సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- పాడేరు, అరకు, రంపచోడవరం గ్రామాల్లో 'గడప గడపకు'
- ఎమ్మెల్యేలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, చెట్టి పాల్గుణ, నాగులపల్లి ధనలక్ష్మిలకు ఘన స్వాగతం


మూలపేటలో సంక్షేమ పథకాల బ్రోచర్‌ను గ్రామస్తులు అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి


సిర్లమామిడివలసలో గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ


గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

కొయ్యూరు: గిరిజన సంక్షేమం, అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని మూలపేట పంచాయతీ బొంకులపాలెం, మర్రిపాలెం, మూలపేటలో గ్రామాల్లో మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 250 గడపలను ఎమ్మెల్యే సందర్శించారు. సంక్షేమ పథకాల అమలు తీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఏజెన్సీ అభివృద్ధికి పెద్దపీట: పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ఏజెన్సీ అభివృద్ధి జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనుల అభ్యున్నతి కోసం విశేష కృషి చేస్తున్నారన్నారు. గిరిజన రైతులకు అటవీ హక్కు పట్టాలు కల్పించడం చరిత్రాత్మకమన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఎవరికైనా పథకాలు రాకుంటే పూర్తిగా వివరాలు తెలుసుకొని పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు సక్రమంగా, సకాలంలో అందుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు నూకరాజు, వైస్ ఎంపీపీ వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు, సర్పంచ్‌లు వెంకటలక్ష్మి, భవానీ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ముసిలినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు బాబులు, ఉప సర్పంచ్ కొండలరావు, ఎంపీడీవో మేరీరోజ్, నాయకులు సత్యనారాయణ, రాజులమ్మ, నూకాలమ్మ, సుధాకర్, సూరిబాబు, పోతురాజు, శేఖర్, చిన్నభాయి, సురేష్ పట్నాయక్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ రూరల్: అర్హులందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని పద్మాపురం పంచాయతీలో భీముడువలస, సిర్లమామిడివలస, రణజిల్లేడ గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 227 గడపలను సందర్శించారు. ఇంటింటికి వెళ్లి యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లోని రహదారులు, డ్రైనేజీ తదితర సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యేకు విన్నవించారు.

దీనిపై ఎమ్మెల్యే పాల్గుణ స్పందించి ఆయా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీపీ ఉషారాణి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి అస్తినకుమార్,(శ్రీను), వైస్ ఎంపీపీ రామన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజారమేష్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్, సర్పంచ్‌లు సుస్మిత, రాధిక, ఎంపీటీసీ సభ్యురాలు కుమారి, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో వెంకటేష్‌నాయకులు అరుణకుమారి, సుమిత్ర, రఘునాథ్, అప్పాలు, రంజిత్, యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

రాజవొమ్మంగి: మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రభుత్వం అందిస్తోందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని దూసరపాము సచివాలయ పరిధిలోని ఎర్రంపాడు, సుబ్బంపాడు గ్రామాల్లో మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఆయా గ్రామాల్లో 136 గడపలను సందర్శించారు. గ్రామస్తులకు ఆమెకు తిలకందిద్ది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలుచేస్తున్న గ్రామ సచివాలయం, వలంటీర్ల వ్యవస్థతో ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. గడప గడపకు కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా తమకు భూమి లేకపోయినా పది ఎకరాలు ఉన్నట్టు రికార్డుల్లో చూపించడంతో పలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నామని పలువురు ఎమ్మెల్యేకు సమస్యను విన్నవించారు. పూర్వీకుల నుంచి భూముల పంపకంతో పరిమితికి మించి భూకమతాలు ఉన్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ధనలక్ష్మి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణకు ఆదేశించారు. జాతీయరహదారి నుంచి ఎర్రంపాడు వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మించాలని, మార్గ మధ్యలో వట్టిగెడ్డ వాగుపై వంతెన నిర్మించాలని పలువురు ఎమ్మెల్యే కోరారు. త్వరలో సమస్య పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, మండల పార్టీ కన్వీనర్ రామకృష్ణ, జెట్పీటీసీ సభ్యురాలు జ్యోతి, సర్పంచ్ శివ, వైస్ ఎంపీపీ చంద్రరాణి, రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు గంగదుర్గ, సర్పంచ్‌లు శుభలక్ష్మి, చంద్రుడు, శుభలక్ష్మి, నిర్మలాదేవి, పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటేష్‌రాజు, నాయకులు సత్యనారాయణ, రాజుబాబు, ముసలయ్య, వెంకటరమణ, తాతారావు, ఎస్‌ఐ గోపీ నరేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వంతెన కోసం వినతి


ఎంపీ మాధవికి వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్ సుబ్బారావు

డుంబ్రిగుడ: కించుమండ సమీపంలోని సంపంగి గెడ్డపై వంతెన (బ్రిడ్జి) నిర్మించాలని కోరుతూ అరకు ఎంపీ గొడ్డేటి మాధవిని సర్పంచ్ తదితరులు వినతిపత్రం అందజేశారు. విశాఖపట్నంలోని క్యాంపు కార్యాలయంలో ఎంపీ మాధవిని వారు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంపంగి గెడ్డపై వంతెన గురించి వివరించారు. 2014లోని హుద్‌హుద్ తుపానులో వంతెన కొట్టుకుపోయిందని, ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మించలేదని, దీంతో చాలా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వినతిలో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఎంపీ మాధవి వంతెన నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు ఆయన చెప్పారు.

ఎమ్మెల్యే గణేష్‌కు పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పరామర్శ


ఎమ్మెల్యే గణేష్‌ను పరామర్శిస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్ల భాగ్యలక్ష్మి, నేతలు

సాక్షి, పాడేరు: కాలికి గాయంతో వైద్యసేవలు పొంది కోలుకుంటున్న నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌ను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పరామర్శించారు. నర్సీపట్నంలోని బొడ్డుపల్లి గ్రామంలోని అతని నివాస గృహానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మంగళవారం వెళ్లారు. మూడు రాజధానులకు మద్దతుగా ఇటీవల గొలుగొండలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే గణేష్ గాయపడ్డారు. ఆయనను పాడేరు ఎమ్మెల్యే పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు బాబులు, బీసీ కార్పొరేషన్ డెరెక్టర్ నాగమణి తదితరులున్నారు.

జీసీసీ జూనియర్ అసిస్టెంట్ మృతికి సంతాపం


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జీసీసీ మేనేజర్ వెంకటేశ్వర్లు

డుంబ్రిగుడ: గిరిజన సహకార సంస్థ జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బి.శ్రీనివాసరావు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జీసీసీ బ్రాంచ్ మేనేజర్ బుక్క వెంకటేశ్వర్లు, సిబ్బంది మృతుడి కుటుంబానికి కలిసి పరామర్శించారు. మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీసీసీ తరఫున రూ.25వేలను మృతుడు శ్రీనివాసరావు కుటుంబానికి ఆర్థికసాయమందించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలు అందేలా చర్యలు తీసుకుంటామని మేనేజర్ మృతుడి కుటుంబానికి భరోసా ఇచ్చారు. జీసీసీ సూపరింటెండెంట్ దామోదర్, సిబ్బంది ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


ర్యాలీలో పాల్గొన్న సీఐ దేముడుబాబు

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ఆవరణలో ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అరకులోయ సీఐ జి.దేముడుబాబు మంగళవారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి సహకరించాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా × మీ కోసం మీ పోలీసు× కార్యక్రమంలో భాగంగా గంజాయి, సారా అనర్థాలపై అవగాహన కల్పించారు. భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పర్యాటకులతో స్నేహపూర్వకంగా మెలగాలని, ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో వెంకటేష్, పోలీస్, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు తప్పనిసరి


వరిపై తెగుళ్లను పరిశీలిస్తున్న ఏఓ రమేష్‌నాయుడు

రాజవొమ్మంగి: వరిపై చిరుపొట్టదశలో పొడచూపుతున్న తెగుళ్ల నివారణకు రైతులు చర్యలు చేపట్టాలని రాజవొమ్మంగి వ్యవసాయాధికారి రమేష్ నాయుడు సూచించారు. ఆయన మంగళవారం మండలంలోని పలు పంటలను పరిశీలించారు. వరిపై ప్రస్తుతం అగ్గితెగులు, పొట్టకుళ్లు అధికంగా కనుపిస్తున్నాయన్నారు. మరో వారం, పదిరోజుల్లో వెన్నులు బయటకు వచ్చే సమయం కావడంతో పంటకు తగిన గాలి, వెలుతురు తగిలే చూడాలన్నారు. నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. నిత్యం వర్షాలు కురుస్తుండడం, ఆకాశం మేఘావృతమై ఉండడంతో వరిపై తెగుళ్ల ఆశిస్తాయన్నారు. అగ్గితెగులు నివారణకు ట్రై సైక్లోజోల్ (భీమ్) 0.6 గ్రాములు లీటరు నీటికి లేదా ఐసోప్రొథాయేన్ 1.5 మిల్లీలీటర్లు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. పొట్టకుళ్లు తెగులు అదుపునకు కాసుగామైసిన్ 2 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు తమను గాని లేక ఆర్‌బీకేలో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి సలహాలు, సూచనలు తీసకోవచ్చన్నారు.

నేడు డౌనూరులో 'గడప గడపకు '

కొయ్యూరు: మండలంలోని డౌనూరు పంచాయతీలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హాజరవుతారని, పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు.

నాడు-నేడు పనులు వేగవంతం

- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ


కళాశాలలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

డుంబ్రిగుడ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు-నేడు ద్వారా మంజూరైన రూ.83లక్షల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు పెద్దపీట వేశారని, ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్‌కు దీటుగా రూపురేఖలు మారుతున్నాయన్నారు. నాడు-నేడు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు గీతా, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజారమేష్, నాయకులు కృష్ణారావు, సింహాచలం, శ్రీరాములు, మల్లేష్, ప్రిన్సిపాల్ పార్వతి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగుతో భూసంరక్షణ

రంపచోడవరం: ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు పాటించడం ద్వారా భూమిని సంరక్షించుకోవచ్చని లయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, సహజ వనరుల యాజమాన్య విభాగం మేనేజర్ కోటేశ్వరరావు అన్నారు. పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం డివిజన్‌లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లుకు వాతావరణ అనుకూల వ్యవసాయం- అందుబాటులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అంశంపై ఒకరోజు వర్క్‌షాపు జరిగింది. ఆయన మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం, భూతాపం అంశాలపై వివరించారు. వాతావరణ ఉద్గారాలు తగ్గించే వ్యవసాయం చేస్తే బాగుటుందన్నారు. సంప్రదాయ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు పాటించాలని తీర్మానించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి వివరించారు. చిన్న తరహా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సాగునీరు, తాగునీటి కోసం సౌరశక్తిని ఉపయోగించుకోవడంతో వాతావరణంలో ఉద్గారాలను తగ్గించుకోవచ్చన్నారు. పర్యావరణ మార్పులు, ఆహారం గురించి ఆకుల పద్మావతి వివరించారు.

బోధన సామర్థ్యాలు పెంచుకోవాలి


మాట్లాడుతున్న ఎంఈవో తాతబ్బాయి

మారేడుమిల్లి: ఉపాధ్యాయులు తమ బోధన సామర్థ్యాలను పెంపొందించుకోవాలని ఎంఈవో కె.తాతబ్బాయి దొర అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యా శాఖ, సమగ్ర శిక్షా అభియాన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న నాలుగు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఎంఈవో తాతబ్బాయి దొర మాట్లాడుతూ మొదటి విడతలో మండలంలోని 49 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తామని, రెండవ విడతతో మిగిలిన వారికి శిక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుని విద్యార్థుల అభ్యసనా స్థాయిని పెంపొందించాలని సూచించారు. రీసోర్స్ పర్సన్లుగా వెంకటేశ్వర్లు, కమలాకర్ బాబు, దేవిరెడ్డి, జగజీవన్ వ్యవహరిస్తున్నట్టు చెప్పారు.

మెటల్ క్వారీ అనుమతికి తీర్మానం


జడ్డంగి సచివాలయంలో నిర్వహిస్తున్న గ్రామసభ

రాజవొమ్మంగి: జడ్డంగి వద్ద సర్వే నంబర్ 188లో, 2.1 హెక్టార్ల విస్తీర్ణం గల ఓ కొండను మెటల్‌క్వారీ కోసం ఉపయోగించుకోవచ్చని మంగళవారం గ్రామసభ తీర్మానించింది. 516ఈ జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా అవసరమైన మెటీరియల్ కోసం అనంతపురానికి చెందిన ఓ వ్యక్తి దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై రెవెన్యూ, అటవీశాఖ అధికారులు, గ్రామ పంచాయతీ పాలకవర్గంతో జరిగిన పీసా గ్రామసభలో ఈ మేరకు అనుమతి ఇస్తు తీర్మానించారు. పంచాయతీ కార్యదర్శి పావని, సర్పంచ్ మురళీకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు, వార్డుమెంబర్లు, నాయకులు, వీఆర్వో సీతారపు నానాజీ, పోలీసు అధికారులు, పరిసర ప్రాంత రైతులు పాల్గొన్నారు.

వీవోఏల నిరసన

ముంచంగిపుట్టు: సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక వెలుగు కార్యాలయం ఎదుట వీవోఏలు బైఠాయించి మంగళవారం నిరసన చేపట్టారు. ఉద్యోగ భద్రత, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజారావు, జ్యోతి, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మండలానికి చెందిన వీవోఏలు వెలుగు కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన చేశారు. ఏపీఎంకు వినతిపత్రం అందజేశారు. చంటమ్మ, బాలరాజు, శోభన్ పాల్గొన్నారు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి


కంఠభంసుగుడ పాఠశాలను సందర్శించిన యూటీఎఫ్ నాయకులు

అరకులోయ రూరల్: మండల కేంద్రంలో మంగళవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో జీపుజాత నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మహేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈనెల 30న పాడేరులో చేపట్టనున్న యూటీఎఫ్ రాష్ట్ర స్థాయి సదస్సు విజయవంతం చేయాలని కోరారు. బృందం సభ్యులు పర్యటించి గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుకున్నారు. రఘునాథ్ శెట్టి, రాంబాబు, బాబూరావు, దేముడు తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన జీపుజాతలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు చెప్పారు. పాఠశాలల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం


రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో ఉమామహేష్

గూడెంకొత్తవీధి: వంచెల గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో ఉమామహేష్ మంగళవారం సందర్శించారు. సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కార్డులను అర్హులందరికీ అందజేయాలని ఆదేశించారు. సిబ్బంది రోజూ హాజరు విధిగా వేయాలని, గైర్హాజరైతే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని నిర్మాణంలో చెత్త సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు.

సమస్యలతో సతమతం


చిత్తడిగా మారిన కామయ్యపేట రోడ్డు


రాయపల్లిలో నిరుపయోగంగా చెత్త సంపద తయారీ కేంద్రం

హుకుంపేట: తుపాను కారణంగా వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు ప్రాంతాల ప్రధాన రహదారులు దెబ్బతిన్నాయి. మండలంలోని ఎగమాలపాడు, కిన్నెర్లోవా, దుగ్గం రోడ్లతో పాటు ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతానికి వెళ్లే ప్రధాన రహదారి కామయ్యపేట రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయని, రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని వాహనచోదుకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హుకుంపేట-కామయ్యపేట రోడ్డు పీఆర్ నిధులతో సుమారు 2.40 కోట్లతో రోడ్డు మంజురైనప్పటికీ పనులు ఇంకా ప్రారంభం కాలేదంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

నిరుపయోగంగా చెత్త సంపద తయారీ కేంద్రం

అడ్డతీగల: అడ్డతీగల మండలం రాయపల్లిలో రెండున్నరేళ్ల క్రితం రూ.6 లక్షలు వ్యయం చేసి చెత్త నుంచి సంపద కేంద్రం నిర్మించారు. నెలరోజులైనా గడవక ముందే సంపద కేంద్రం నిరుపయోగంగా మారింది. ఇనుప రేకులు, పైపులు పాడైపోయాయి. సంపద కేంద్రం పరిస్థితిని స్థానిక పంచాయతీ అధికారులు మండల స్థాయిలోని ఎంపీడీఓ, ఉపాధి హామీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఉన్నతాధికారులకు వివరించిన ఉపాధి హామీ అధికారులు మరమ్మతుల కోసం నిధులు సరిపడకపోవడంతో పనులు నిలిచిపోయాయి. రెండేళ్లుగా పనులు జరగకపోవడంతో చెత్త సంపద కేంద్రం అలంకారప్రాయంగా దర్శనమిస్తోందని,శిథిల దశకు చేరుకుంటుందని స్థానికులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీఓ రత్నరాజు మాట్లాడుతూ ఈవోపిఆర్డీ, ఉపాధి హామీ అధికారులతో చర్చించి సంపద కేంద్రం వినియోగంలోనికి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

స్వచ్ఛందంగా గోతుల పూడ్చివేత


రహదారిపై గుంతలు పూడుస్తున్న దృశ్యం

ఎటపాక: మండల కేంద్రం ఎటపాకలో ప్రధాన రహదారిపై ఉన్న గోతులను సర్వేయర్ దీపిక ఆధ్వర్యంలో మంగళవారం పూడ్చివేశారు. భద్రాచలం నుంచి చర్ల వెళ్లే రహదారిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గోతులు పడ్డాయి. ఈ ప్రాంతంలో తరచు వాహనాలు ప్రమాదాలకు గురికావడంతో సర్వేయర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గోతులను సిమెంట్, కంకరతో పూడ్చివేశారు. ఈమెకు సహకారంగా సీఐ గజేంద్రకుమార్, ఎస్‌ఐ పార్థసారది, వివిధ పార్టీల నాయకులు నర్సింహారావు, సతీష్, ఉమాశంకర్‌నాయుడు తదితరులు వచ్చారు.సర్వేయర్ సేవా భావాన్ని పలువురు అభినందించారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

రంపచోడవరం: రంపచోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కెవీవీ సత్యనారాయణ అధ్యక్షతన జాతీయ సేవా సంస్థ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 125 జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. విద్యార్థులకు దేశభక్తి గీతాలు, పరుగు పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుతులు అందజేశారు.

సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ మృతికి సంతాపం


మృతుడు వర్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు

వై.రామవరం: రంగంపేట మండలం జి.దొంతమూరు గ్రామ సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఇ.సుభాష్‌చంద్రవర్మ మృతిపట్ల స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం సంతాప సభ నిర్వహించారు. ఎంపీపీ కడబాల ఆనందరావు, జడ్‌పీటీసీ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు భారతిబాబు, బాబి తదితరులు పాల్గొన్నారు. వర్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. బార్గవచరన్, లోవకుమారి, దీప, భవాని, తదితరులు పాల్గొన్నారు.

మిడ్డేమీల్స్ జిల్లా కమిటీ నూతన కార్యవర్గం

చింతపల్లి రూరల్: అల్లూరి సీతారామరాజు జిల్లా మధ్యాహ్న భోజన పథకం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా లక్ష్మీ, సాముదేవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షుడు చిన్నయ్య పడాల్ తెలిపారు. చింతపల్లిలో సోమవారం జరిగిన జిల్లా మహ సభలో ఆయా మండలాల నుంచి వచ్చిన కార్మికుల సమక్షంలో 15 మంది సభ్యులతో కూడిన కమిటీ నియామకమైనట్టు తెలిపారు.

రైతులకు అండగా ప్రభుత్వం

కూనవరం: ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రెండవ విడత రైతు భరోసా, పీఎం కిసాన్ సొమ్మును జమ చేసిందని, సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు విజయ మంగళవారం చెప్పారు. వారు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒకవేళ రైతుల ఖాతాల్లో సొమ్ము జమకాకపోతే రైతు భరోసా కేంద్రంలోని వ్యవసాయ సిబ్బంది, ఏవో దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశాల మేరకు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా



పక్షవాతం బారిన గిరిజనం
- కుమాడ పరిసర గ్రామాల్లో వ్యాధి ప్రభావం
- జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పు తప్పనిసరంటున్న వైద్యులు

IIలో



ఆశ్రమాల్లో కచ్చితంగా మెనూ అమలు
- గిరిజన సంక్షేమ విద్యాశాఖ డీడీ కొండలరావు

IIలో



ముంచెత్తిన వాన
- మన్యాన్ని వీడని వర్షాలు
- స్తంభించిన జనజీవనం

IIలో

బుధవారం । 19 । అక్టోబర్ । 2022

న్యూస్‌రీల్

విదేశీ వ్యవహారాల కమిటీ సమావేశానికి అరకు ఎంపీ

కొయ్యూరు: విదేశీ వ్యవహారాల కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు మంగళవారం అరకు ఎంపీ మాధవి డిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈ విషయాన్ని ఆమె కార్యాలయ మీడియా ఇన్‌చార్జి రామ్ తెలిపారు. బుధవారం ఎంపీ అందుబాటులో ఉండరని, ఈ విషయాన్ని నియోజకవర్గ ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

108లో సుఖ ప్రసవం



తల్లీ బిడ్డతో 108 సిబ్బంది

కొయ్యూరు: మండలంలోని మంప పంచాయతీ ఆకులపాడుకు చెందిన గర్భిణి లోతా చినతల్లి 108 వాహనంలో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఆమెకు సోమవారం సాయంత్రం పురిటి నొప్పులు రావడంతో 108 వాహనంలో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో ప్రసవించింది. తల్లీబిడ్డ క్షేమంగానే ఉన్నారని, వారిని రాజేంద్రపాలెం ఆస్పత్రికి తరలించినట్టు పైలెట్ ఈశ్వరరావు తెలిపారు.

అంబేడ్కర్ ఓపెన్ డిగ్రీ అడ్మిషన్లకు గడువు పెంపు

పాడేరు రూరల్ : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీలో చేరేందుకు ఈనెల 30 వరకు గడువు పొడిగించినట్లు పాడేరు అభ్యాసకుల సహాయ కేంద్రం కో ఆర్డినేటర్ ఎ.మురళీధరరావు తెలిపారు. ఇంటర్, నేషనల్ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఇంటర్ పూర్తి చేసిన వారు, పాలిటెక్నిక్, 2022లో ఐటీఐ పాసైన వారు నేరుగా అడ్మిషన్లు పొందవచ్చున్నారు. డిగ్రీ రెండో, మూడో సంవత్సరం విద్యార్థులు కోర్సు, ట్యూషన్ ఫీజులు ఈనెల 30 వరకు చెల్లించవచ్చునన్నారు. పూర్తి వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్ లేదా 9490458695, 7382928728, 9490372020 నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన



మాట్లాడుతున్న డీఈవో రమేష్

హుకుంపేట: మూడు నుంచి ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే రీతిలో బోధించాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ సూచించారు. మంగళవారం ఆయన స్థానిక ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ప్రత్యేక విధానంలో బోధించడం వల్ల మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రామచంద్రరావు, విద్యాశాఖ కోఆర్డినేటర్ జయరాజ్, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం తగదు



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల సామర్థ్యాన్ని పరీక్షిస్తున్న సీడీపీవో సంధ్యారాణి

సీడీపీవో సంధ్యారాణి

రంపచోడవరం: అంగన్‌వాడీ కేంద్రాల్లో సక్రమంగా విధులు నిర్వహించాలని, లేకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని సీడీపీవో సంధ్యారాణి హెచ్చరించారు. దేవీపట్నం మండలం దండంగి, గంగంపాలెం అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఆమె సందర్శించారు. దండంగి అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా విధులకు డుమ్మాకొట్టినట్లు గుర్తించారు. ఆమెపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పిల్లలకు పీపీ–1, పీపీ–2 పుస్తకాల్లోని పాఠ్యాంశాలను తప్పనిసరిగా బోధించాలని సూచించారు. గ్రామంలో ఉన్న హైరిస్క్ గర్భిణుల గృహాలను సందర్శించి వారికి తగిన సూచనలు చేశారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ పథకం ద్వారా అందించే ఒక పూట భోజనాన్ని పాలు, గుడ్లు తీసుకుని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు.

ఆధునికీకరణకు అధ్యయనం

- జలవిద్యుత్ కేంద్రాల్లో అంతరాయంపై దృష్టి
- మెరుగుపరిచే దిశగా అడుగులు
- కేంద్ర ప్రభుత్వ ఇంజినీరింగ్ సంస్థ మెకాన్‌ను నివేదిక కోరిన ఏపీ జెన్‌కో

విద్యుత్ కాంప్లెక్సు	: సీలేరు
జలవిద్యుత్ కేంద్రాలు	: మాచ్‌ఖండ్, సీలేరు, డొంకరాయి, పొల్లూరు
ఉత్పత్తి అయ్యే విద్యుత్	: 1075 మెగావాట్లు



స్థాయి పెరగనున్న పొల్లూరు జలవిద్యుత్ కేంద్రం

రంపచోడవరం/మోతుగూడెం: సీలేరు కాంప్లెక్సు పరిధిలోని జలవిద్యుత్ కేంద్రాల ఆధునికీకరించే దిశగా ఏపీ జెన్‌కో అడుగులు వేస్తోంది. ఇవి నిర్మించి 50 ఏళ్లు పూర్తికావడంతో అక్కడక్కడ యూనిట్లు మొరాయిస్తున్నాయి. దీని ప్రభావం జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంపై చూపిస్తోంది. ఫలితంగా ఏపీ జెన్‌కో ఆదాయం కోల్పోతోంది. ఈ పరిస్థితి నుంచి బయట పడేందుకు కేంద్ర ప్రభుత్వ ఇంజినీరింగ్ సంస్థ మెకాన్‌కు అధ్యయన బాధ్యతలు అప్పగించింది.

మరమ్మతులు చేపట్టినా..

మరమ్మతులు చేపట్టినా తిరిగి అదే సమస్యతో యూనిట్లు నిలిచిపోతున్న సందర్భాలు నెలకొనడంతో ఏపీ జెన్‌కో అధికారులు అన్ని జలవిద్యుత్ కేంద్రాల్లో యూనిట్ల పరిస్థితులపై అధ్యయనం చేశారు. దీనిలో భాగంగా పొల్లూరు జలవిద్యుత్ కేంద్రంలో యూనిట్ల పనితీరుపై అధ్యయన బాధ్యతను కేంద్ర ప్రభుత్వ ఇంజినీరింగ్ సంస్థ మెకాన్‌కు నాలుగు నెలల క్రితం అప్పగించారు. ఈ మేరకు 20 రోజుల పాటు పరిశీలన జరిగింది. యూనిట్లలో అంతర్గత భాగాలను సైతం పరిశీలించారు. దీనిపై ఏపీ జెన్‌కో ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. యూనిట్ల జీవితకాలం పెంచేందుకు ఎంత ఖర్చువుతుంది.. ఏం చేయాలి. ఏ సంస్థకు పనులు అప్పగించాలి అనే దానిపై కూడా మరో రెండు నెలల్లో మెకాన్ సంస్థ మరో నివేదిక అందజేయనుందని ఏపీ జెన్‌కో అధికారవర్గాలు తెలిపాయి. దీని ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నాయి.

సీలేరు కాంప్లెక్సు పరిధిలో..

సీలేరు కాంప్లెక్సు పరిధిలోని జలవిద్యుత్ కేంద్రాలు ప్రస్తుతం నిరంతరాయంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. అయితే కొంతకాలం క్రితం నుంచి కొద్దిపాటి మరమ్మతుల కారణంగా యూనిట్లు నిలిచిపోతున పరిస్థితి. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అప్పర్ సీలేరులో ఒకటి, రెండు యూనిట్లు, లోయర్ సీలేరులో మూడు, నాలుగు యూనిట్లను యాభై ఏళ్ల క్రితం నిర్మించారు.

అయితే 25 ఏళ్ల దాటిన తరువాత యూనిట్లకు పూర్తిస్థాయిలో ఓవరాలింగ్ చేయాల్సి ఉంది. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడంతో యూనిట్లు మొరాయించేవి. మరమ్మతులకోసం రూ.కోట్లలో నిధులు వెచ్చించినా ఫలితం కనిపించడం లేదన్న విమర్శలున్నాయి.

- సీలేరు కాంప్లెక్సు పరిధిలో మాచ్‌ఖండ్, సీలేరు, డొంకరాయి, పొల్లూరు జలవిద్యుత్ కేంద్రాలు ఉన్నాయి. వీటి ద్వారా 1075 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోందని ఏపీ జెన్‌కో అధికారవర్గాలు తెలిపాయి.
- మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలో ఆరు యూనిట్లు ద్వారా 120 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది.
- సీలేరు ప్రాజెక్టులో నాలుగు యూనిట్ల ద్వారా 240 మెగా వాట్లు ఉత్పత్తి అవుతోంది.
- డొంకరాయిలో ఒక యూనిట్ ద్వారా 25 మెగా వాట్లు విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.
- పొల్లూరు జలవిద్యుత్ కేంద్రంలోని నాలుగు యూనిట్ల ద్వారా 460 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. ఇదే కేంద్రంలో మరో రెండు యూనిట్ల నిర్మాణానికి టెండర్ల ఖరారయ్యాయి. ఈ పనులను రూ.530 కోట్లతో చేపట్టనున్నారు. ఇవి పూర్తయితే అదనంగా మరో 230 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది.

నివేదిక ఆధారంగా పనులు



పొల్లూరు జలవిద్యుత్ కేంద్రం నిర్మించి 50 ఏళ్లు పూర్తయింది. ఇక్కడి యూనిట్ల జీవిత కాలం పెంచేందుకు ప్రభుత్వ రంగ సంస్థ మెకాన్‌ను నివేదిక కోరాం. వచ్చిన వెంటనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యూనిట్లు జీవిత కాలం పెంచేందుకు తదుపరి చర్యలు తీసుకుంటాం.

–కె.వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జి చీఫ్ ఇంజనీర్, మోతుగూడెం

21 నుంచి 'ఫ్యామిలీ కాన్సెప్ట్' వైద్య సేవలు

ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సుజాత వెల్లడి



పీఎంఆర్‌సీలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సుజాత

రంపచోడవరం: ఈనెల 21న నుంచి వైఎస్సార్ హెల్త్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ సేవలు ప్రారంభం కానున్నట్టు ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత తెలిపారు. మంగళవారం స్థానిక పీఎంఆర్‌సీలో ఫ్యామిలీ ఫెసిలిటేషన్ కాన్సెప్ట్‌లో భాగంగా ఏడీఎంహెచ్‌వోలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ప్రతీ సచివాలయానికి మొబైల్ మెడికల్ టీమ్‌లు వెళ్తాయని పేర్కొన్నారు. మొబైల్ టీంలో డాక్టర్, సిబ్బంది బృందంగా ఉంటారన్నారు. గ్రామసచివాలయంలో రోగులను పరీక్షిస్తారని, అనంతరం దగ్గరలోని స్కూల్, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తారని ఆమె పేర్కొన్నారు. ఏడీఎంహెచ్‌వోలు పుల్లయ్య, జిల్లా నోడల్ ఆఫీసర్ దేవి తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో భూముల రీసర్వే

- గిరి రైతులకు హక్కు పత్రాలు పంపిణీ
- కలెక్టర్ సుమిత్‌కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్

రంపచోడవరం: ఏజెన్సీలోని గిరి రైతుల భూమున్నింటికీ రీసర్వే చేసి హక్కు పత్రాలు పంపిణీ చేస్తామని కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో ఆయన జగనన్న భూహక్కు, భూరక్ష కార్యక్రమం ద్వారా భూహక్కు పత్రాల పంపిణీపై ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్ శుభం బన్సల్‌లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలోని భూములకు హద్దులు ఏర్పాటు చేసి హక్కు పత్రాలు మంజూరు చేస్తామన్నారు. ఇందుకుగాను మొదటి విడతలో 51 గ్రామాలను ఎంపిక చేసినట్టు చెప్పారు. కుటుంబంలో భూ యజమాని మృతి చెందితే అతనికి సంబంధించి భూములను తగిన ధ్రువపత్రాల ఆధారంగా మ్యుటేషన్ ద్వారా పట్టాలు మంజూరు చేయాలని ఆదేశించారు. పట్టాదారు పేరు మీద ఉన్న భూములకు కౌలు రైతుల పేర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ రాయకూడదన్నారు. ఏజెన్సీలో ప్రతి గ్రామానికి ఒక మ్యాప్ ఉంటుందని దాని ప్రకారం సర్వే చేయాలన్నారు. పూర్వ నుంచి ఉండే రోడ్డులు, చెరువులు గ్రామానికి సంబంధించిన భూములు ఎవరు అక్రమించుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే సమయంలో వీఆర్‌వోలు, గ్రామసచివాలయ సర్వేయర్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సచివాలయాల వారీగా భూ వివరాలపై ఆయన చర్చించారు. రైతు భరోసా పథకాన్ని అర్హులైన వారికి అందించేందుకు ఆధార్ కార్డుల్లో తప్పులు లేకుండా సరి చేసుకోవాలన్నారు. ఫారం–6 గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం గిరిజనేతరులకు గిరిజన ప్రాంతంలో భూములపై ఎటువంటి హక్కులు ఉండవన్నారు. సర్వే సమయంలో రికార్డులు అందుబాటులో పెట్టుకోవాలని తెలిపారు. జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్ మాట్లాడుతూ సర్వేకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు సబ్ కలెక్టర్‌కు నివేదించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రికార్డులు పక్కాగా ఉంటే ఇబ్బంది ఉండదన్నారు. సర్వే సమయంలో గ్రామపెద్దలు, సర్పంచ్‌లు అందుబాటులో ఉంటే ఎటువంటి సమస్యలు రావన్నారు. మ్యుటేషన్‌కు గ్రామ సభ తీర్మానం చాలా ముఖ్యమైనదన్నారు. సమావేశంలో జిల్లా సర్వే అధికారి మోహనరావు, డీఎస్‌ఐ దేవేంద్రుడు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు 56 కేంద్రాల ఏర్పాటు



సమావేశానికి హాజరైన అధికారులు

- వచ్చే నెల నుంచి సేకరణ ప్రక్రియ
- కలెక్టర్ సుమిత్ కుమార్

రంపచోడవరం: జిల్లాలోని రైతులు పండించిన ధాన్యాన్ని నవంబర్ నెల నుంచి కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో ఆయన తహసీల్దార్లు, సివిల్ సప్లయ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లాలో 556 కేంద్రాలు ఏర్పాటుచేయనున్నట్టు చెప్పారు. వీటిలో 44 కేంద్రాలను రంపచోడవరం డివిజన్‌కు కేటాయించామన్నారు. ధాన్యం సేకరణకు లక్ష గోనె సంచులను సిద్ధం చేయాలని సివిల్ సప్లయి అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

సత్యదేవుని దీక్షా వస్త్రాల పంపిణీ



దీక్షా వస్త్రాలను అందజేస్తున్న సీఐ రాంబాబు, దేవస్థానం సిబ్బంది, తణుకు వెంకటరామయ్య

అడ్డతీగల: అన్నవరం సత్యనారాయణస్వామివారి దీక్షా వస్త్రాలను దేవస్థానం అధికారులు మంగళవారం దేవస్థానం సూపరింటెండెంట్ వెంకటరమణ పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకుడు తణుకు వెంకటరామయ్యకు అందజేశారు. అనంతరం వీటిని అడ్డతీగల సీఐ వై.రాంబాబు, ఎస్ఐ అప్పలరాజు,అన్నవరం దేవస్థానం సిబ్బంది, వెంకటరామయ్య తదితరులు దీక్ష చేపట్టే వారికి పంపిణీ చేశారు. 500 మంది దీక్ష చేపట్టేందుకు అవసరమైన వస్త్రాలు ఉన్నాయని, వీటిని 11 మండలాల్లోని గిరి భక్తులకు అందజేస్తామని వెంకటరామయ్య తెలిపారు. తొలి విడతగా ఈనెల 21న 27 రోజుల దీక్షలు చేపట్టే వారికి పవనగిరి క్షేత్రంలో మాలధారణ నిర్వహిస్తామన్నారు. తరువాత 18, తొమ్మిది రోజుల దీక్ష చేపట్టేవారికి మాలధారణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

డీఎంహెచ్‌వోగా జమీల్ బాషా



డీఎంహెచ్‌వో జమీల్ బాషాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైద్యులు

సాక్షి,పాడేరు : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పదోన్నతిపై నియమితులైన జమీల్ బాషా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అన్నమయ్య జిల్లాలో పనిచేస్తున్న సీనియర్ వైద్యులుగా పనిచేస్తున్న ఈయనను ప్రభుత్వం అల్లూరి జిల్లా డీఎంహెచ్‌వోగా నియమించింది. ఇంత వరకు ఇక్కడ ఇన్‌చార్జి డీఎంహెచ్‌వోగా నాలుగు నెలల పాటు పనిచేసిన డాక్టర్ బి.సుజాతను యథావిధిగా విశాఖలోని రీజనల్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్‌గా ప్రభుత్వం వెనక్కి పంపింది. ఈ మేరకు ఆమె బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు. డీఎంహెచ్‌వో జమీల్ బాషాకు ఏడీఎంహెచ్‌వో డాక్టర్ కె.లీలా ప్రసాద్, జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ తమర్బ విశ్వేశ్వరనాయుడు తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

మన్యంలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు



అరకులోయలో ఉదయం కురుస్తున్న మంచు

సాక్షి,పాడేరు: చలికాలం ప్రారంభం కాకముందే జిల్లాలో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. పొగమంచు రెండు రోజుల నుంచి దట్టంగా కురుస్తోంది. అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ పేర్కొంటోంది. మన్యంలో మాత్రం ఓ వైపు వర్షాలు కురుస్తూనే అర్ధరాత్రి నుంచి పొగమంచు తీవ్రత ఎక్కువగా ఉంటోంది. మంగళవారం పాడేరు, అరకులోయ, డుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు, చింతపల్లి.జి.కే.వీధితో పాటు రంపచోడవరం డివిజన్ పరిధిలోని మారేడుమిల్లి, మోతుగూడెం ఘాట్ ప్రాంతాల్లోనూ పొగమంచు దట్టంగా కురిసింది. ఉదయం ఎనిమిది గంటల వరకు మంచు తెరలు వీడలేదు.ఆంధ్రా ఊటీ అరకులోయ, ఆంధ్రా కశ్మీరు లంబసింగి ప్రాంతాల్లో పొగమంచు తీవ్రత నెలకొంది. పాడేరు మండలం వంజంగి హిల్స్, హుకుంపేట మండలంలోని జెండా కొండ, చింతపల్లి మండలం చెరువులవేనం తదితర ప్రాంతాల్లో మంచు అందాలను తిలకించి పర్యాటకులు పరవశించిపోయారు. ఘాట్ ప్రాంతాల్లో పొగమంచు వల్ల వాహన చోదకులు ఇబ్బందులు పడ్డారు. వేకువజాము నుంచి చలిగాలులు వీస్తున్నాయి. అరకులోయ కేంద్ర కాఫీబోర్డు వద్ద 17 డిగ్రీలు, పాడేరు మండలం మినుములూరు కేంద్ర కాఫీబోర్డులో 18డిగ్రీలు, చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానంలో 18.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం

- ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుపై కలెక్టర్ సమీక్ష
- హాజరైన ఆరు జిల్లాల ఎన్నికల అధికారులు, డీఆర్వోలు, ఆర్డీవోలు



అధికారులకు ఓటర్ల నమోదుపై మార్గదర్శకాలిస్తున్న కలెక్టర్ డా.మల్లికార్జున

సాక్షి, విశాఖపట్నం: ఉత్తరాంధ్ర నియోజకవర్గ పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆరు జిల్లాల అధికారులను ఎన్నికల అధికారి, విశాఖపట్నం కలెక్టర్ డా.ఎ మల్లికార్జున ఆదేశించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియపై విశాఖ కలెక్టరేట్‌లో మంగళవారం సమీక్ష జరిగింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారులు, సహాయ ఓటరు నమోదు అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ ఓటరు నమోదుకు నవంబర్ 7 వరకు గడువు ఉన్న నేపథ్యంలో ప్రతి గ్రాడ్యుయేట్ ఓటుపైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి రెండు రోజులకోసారి పత్రికా ప్రకటనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. శ్రీకాకుళం, పలాస, టెక్కలి, బొబ్బిలి, చీపురుపల్లి, విజయనగరం, పాలకొండ, పార్వతీపురం, నర్సీపట్నం డివిజన్లలో ఓటరు నమోదు పెంచేందుకు ఇంకా కృషి జరగాలన్నారు. పీజీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, యూనివర్సిటీల్లో అర్హత గల పట్టభద్రుల వివరాలను సంబంధిత అధికారులు ధ్రువీకరించిన అనంతరం ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలకు అవగాహన సమావేశాలు నిర్వహించడంతో పాటు వారి నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో ఆరు జిల్లాల డీఆర్వోలు, ఆర్డీవోలు పాల్గొన్నారు.

బాల్యానికి బలం

మె'న్యూ' ఫుడ్
- చిన్నారుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- పోషకాహార, ఎదుగుదల లోపం ఉన్న పిల్లల గుర్తింపు
- ఉమ్మడి జిల్లాలో సుమారు 90 వేల మందికి పోషకాహార కిట్లు పంపిణీకి ఏర్పాట్లు

జిల్లా	ఎదుగుదల లోపం పిల్లలు	పోషకాహార లోపం పిల్లలు
విశాఖపట్నం	10,550	4,480
అనకాపల్లి	15,230	7,196
అల్లూరి జిల్లా	32,999	18,670
మొత్తం	58,779	30,346



సాక్షి, విశాఖపట్నం: సరైన పోషకాహారం అందక ఎదుగుదల లోపించడం చిన్నారులకు శాపంగా మారుతోంది. పోషకాహారలోపంతో మృత్యువాత పడిన చిన్నారులు, రక్త హీనతతో సమస్యల వలయంలో చిక్కుకుంటున్న మహిళల ఆరోగ్య పరిస్థితిపై వివిధ సంస్థల తమ అధ్యయనాల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిస్థితిని రూపుమాపేందుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూనే ఉంది. ప్రత్యేక పథకాలు రూపొందించి చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందిస్తోంది. ఇంకా.. ఉమ్మడి విశాఖ జిల్లాలో దాదాపు 90 వేల మంది చిన్నారుల్లో లోపాలు ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం.. ఆరు నెలల్లో వారి ఆరోగ్య పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకొచ్చి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. వీరందరికీ ప్రత్యేక మెనూతో పోషకాహార కిట్లు అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. శైశవదశ నుంచే చిన్నారులకు పోషకాలందిస్తేనే సరైన ఎదుగుదల కనిపిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజన పథకం ద్వారా చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందిస్తుండటంతో చాలా వరకు పరిస్థితులు మెరుగయ్యాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో వైఎస్సార్ సంపూర్ణపోషణ పేరుతో బాలామృతం, కోడిగుడ్లు, పాలు, పాఠశాలల్లో పూర్తిస్థాయి పోషకాలతో కూడిన జగనన్న గోరుముద్ద ఇలా విభిన్న పథకాలతో చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం శ్రద్ధ వహిస్తోంది. అయినప్పటికీ.. ఇంకా కొంత మంది చిన్నారుల్లో లోపాలు తలెత్తుతున్నాయన్న సమాచారంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తక్షణ చర్యలకు ఆదేశించారు. ప్రతి చిన్నారి పూర్తి ఆరోగ్యవంతుడిగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

ఈ మేరకు పౌష్టికాహారలోపం, ఎదుగుదల లోపం ఉన్న చిన్నారులను గుర్తించేందుకు ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, సచివాలయ ఉద్యోగులతో కలిసి ప్రత్యేక సర్వే జరిగింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో 58,779 మంది చిన్నారులు ఇంకా ఎదుగుదల లోపంతో బాధపడుతున్నట్లు సర్వేలో గుర్తించారు. 30,346 మంది చిన్నారులు పోషకాహార లోపంతో ఉన్నట్లు వివరాలు సేకరించారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 630 సచివాలయాలుండగా ఇందులో 415 సచివాలయాల పరిధిలో మాత్రమే ఈ లోపాలు గల చిన్నారులున్నట్లు సర్వేలో తేలింది. వీరికి అందించే పోషకాహారానికి సంబంధించి యునిసెఫ్ సహకారం అందించనుంది. ఎదుగుదల లోపం ఉన్న చిన్నారులను ఆరు నెలల్లో, పోషకాహారలోపం ఉన్న పిల్లలను మూడు నెలల్లో ఆరోగ్యవంతులుగా మార్చాలనే లక్ష్యంతో అధికారుల బృందం తగిన ఏర్పాట్లు చేస్తోంది.

సచివాలయాల వారీగా లక్ష్యాలు



పుట్టిన ప్రతి చిన్నారీ పూర్తి ఆరోగ్యవంతుడిగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఇందులో భాగంగా సర్వే నిర్వహించాం. నివేదిక ప్రకారం గుర్తించిన చిన్నారుల్లో పోషకాహారలోపం, ఎదుగుదల ఉన్న చిన్నారులకు వేర్వేరు మెనూ తయారు చేసి.. కిట్లు అందించనున్నాం. రక్త హీనత లోపం ఉన్న బాలికలకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నాం. రక్తహీనత నివారణకు సంబంధిత విభాగాలతో చర్యలు చేపడుతున్నాం. ఇందుకోసం సచివాలయాల వారీగా లక్ష్యాల్ని నిర్దేశించుకుంటాం.

– ఎ.మల్లికార్జున, కలెక్టర్

పారదర్శకంగా రీసర్వే ప్రక్రియ


ఎం.రావిలంకలో రైతులు, సిబ్బందితో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్

దేవీపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియ ఎటువంటి లోపాలకు తావులేకుండా పారదర్శకంగా వేగవంతంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్ సూచించారు. మంగళవారం ఆయన సివిల్ సప్లయిస్ డీఎం గణేష్‌కుమార్ తో కలిసి దేవీపట్నం మండలంలో పర్యటించారు. ఇందుకూరుపేట రైతుభరోసా కేంద్రంలో రైతులతో సమావేశమయ్యారు. ఈ క్రాప్, ఈకేవైసీ నమోదు నమోదు వివరాలు తెలుసుకున్నారు. రావిలంక గ్రామంలో రైతులతో సమావేశమయ్యారు. పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీహరి, మండల వ్యవసాయాధికారి జెన్నీ, సొసైటీ కార్యదర్శి కె. పాపారావు పాల్గొన్నారు.

ఆశ్రమాల్లో కచ్చితంగా మెనూ అమలు

గిరిజన సంక్షేమ విద్యాశాఖ డీడీ కొండలరావు

ముంచంగిపుట్టు: ఆశ్రమ పాఠశాలల్లో మెనూ కచ్చితంగా అమలు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని గిరిజన సంక్షేమ విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఐ.కొండలరావు హెచ్చరించారు. మండలంలోని లక్ష్మీపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఆయన మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రికార్డులు, బోధన, విద్యార్థుల హాజరు, పాఠశాలల్లో సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర-2, బాలికల పాఠశాల-1,2లను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న మెనూను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. హెచ్‌ఎంలు లక్ష్మి, పల్లవి, లక్ష్మణరావు పాల్గొన్నారు.

పక్షవాతం బారిన గిరిజనం

జీవన శైలి సమస్యలైన ధూమపానం, మధుమేహం, అధిక ఒత్తిడి, అధిక కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు, గుండె సంబంధ వ్యాధులు పక్షవాతానికి దారితీస్తాయి. ఈ రుగ్మత బారిన పడకూడదంటేం కదలకుండా ఒకేచోట కూర్చునే జీవనశైలిని వదిలించుకోవాలి. ధూమపానం మానుకోవాలి. జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలి. రోజువారీగా తగినన్ని నీళ్లు తాగుతూ డీహైడ్రేషన్‌ను దరిదాపుల్లోకి కూడా రానివ్వకూడదు. మహిళలతో పోలిస్తే పురుషులకే పక్షవాతం వచ్చే ఆస్కారం ఎక్కువగా ఉంటుంది.

- కుమాడ పరిసర గ్రామాల్లో వ్యాధి ప్రభావం
- జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పు తప్పనిసరి
- సూచిస్తున్న వైద్యులు


పక్షవాతంతో బాధపడుతున్న శకుంతల

ముంచంగిపుట్టు : అప్పటి వరకూ మామూలుగా ఉన్న వ్యక్తికి.. హఠాత్తుగా చెయ్యి మొద్దుబారుతుంది. కాలు కదపడమూ కష్టమే అవుతుంది. మూతి వంకర్లు పోతుంది.. మాట పడిపోతుంది. మాట్లాడినా నత్తినత్తిగానే. శరీరం సమతూకం కోల్పోతుంది. చూపులో అస్పష్టత. ఒంట్లో మగతగా ఉంటుంది. స్పందనలు ఉండవు. విపరీతమైన తలనొప్పి... ఇలా పక్షవాతం వ్యాధి లక్షణాలతో కుమాడ పరిసర గ్రామాల్లో గిరిజనుల బాధపడుతున్నారు. గత ఐదేళ్ల కాలంలో ఈ వ్యాధి బారిన పడి ఎనిమిది మంది గిరిజనులు మృతి చెందారు. మరో తొమ్మిది మంది మంచానికి పరిమితం అయ్యారు.

- కుమాడ గ్రామంలో పలువురు పక్షవాతం బారిన పడ్డారు. చింతడి కాంతమ్మ(52), మత్ర దుర్గ (23), ఇంచంగి అప్పలమ్మ, నిక్కుల చిన్నయ్య (65), మఠం శకుంతల(57), మఠం కృష్ణమ్మ(45), చెట్టి రామంజులు (55) బాధపడుతున్నారు. ఈ గ్రామాన్ని ఆనుకొని ఉన్న శిరగంపుట్టులో కూడా శిరగం సరసమ్మ (60), బోనంగిపుట్టులో ముక్కి దేవన్న(70) మంచం పట్టారు. ప్రతినెలా 104 సిబ్బంది వ్యాధిగ్రస్తుల బీపీ, షుగరు పరిస్థితులను బట్టి మందులు ఇస్తున్నారు. రూడకోట వైద్య సిబ్బంది కూడా సేవలందిస్తున్నారు.

ఎనిమిది మంది మృత్యువాత..

కుమాడ గ్రామంలో మఠం జానకమ్మ(55), మఠం చెల్లమ్మ(70), కిముడు సత్యాతమ్మ(45), కొండా కొండాలరావు(60), మఠం సన్యాసి పడాల్(60), పక్క గ్రామమైన మూలపుట్టులో నిక్కుల సత్యం (45), నిక్కుల దమయంతి(70), పనసలపుట్టులో నిక్కుల కృష్ణారావు(50) వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు. ఈ వ్యాధి బారిన ఎందుకు పడుతున్నారో తెలియని పరిస్థితి నెలకొందని, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ప్రత్యేకదృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ముందు జాగ్రత్తలు తప్పనిసరి

ముందు జాగ్రత్తలు తీసుకుంటే పక్షవాతం రాకుండా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. పక్షవాతం వచ్చిన వారిలో 70 శాతం మంది మొదటిసారి స్ట్రోక్‌కు గురైన వారే ఉంటారు. మిగతా 30 శాతం మంది స్ట్రోక్ తిరగబెట్టిన వారుంటారు. అందుకే నివారణలోనూ తొలిజాగ్రత్తలు పాటించాలని వైద్యులు పేర్కొంటున్నారు. ఒకసారి పక్షవాతం వచ్చి రెండోసారి తిరగబెట్టకుండా తీసుకునే జాగ్రత్తలను తదుపరి జాగ్రత్తలుగా చెబుతున్నారు. తొలి జాగ్రత్తలు ఎంతో సులువనీ, వాటిని పాటించడం కూడా తేలికంటున్నారు.

తక్షణమే వైద్యుడిని సంప్రదించాలి

ధూమపానం,మద్యపానం మానుకోవాలి. గిరిజన ప్రాంతంలో దొరికే నాటుసారా చాలా ప్రమాదకరమైనది.పలు రకాల విషపూరిత యూరియా కలుపుతారు. దానితో తయారు చేసిన సారాను సేవించడం వల్ల పక్షవాతం బారిన పడే అవకాశం ఉంది. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలి. నాటు వైద్యం, పసర మందులు వాడకూడదు.

– అశోక్‌సాగర్, వైద్యాధికారి, రూడకోట పీహెచ్‌సీ, ముంచంగిపుట్టు మండలం

అనుమానాస్పద మృతిపై కేసు నమోదు


మృతుడు రమేష్

అనకాపల్లిటౌన్ : వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు పట్టణ ఎస్‌ఐ సత్యనారాయణ మంగళవారం చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. గొలగాం పంచాయతీ గుమస్తా కాలనీకి చెందిన మళ్ల రమేష్ వృత్తిరీత్యా లారీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నట్టు ఎస్‌ఐ పేర్కొన్నారు. సోమవారం ఇంటి నుంచి బయటకెళ్లి వస్తానని చెప్పిన రమేష్ పట్టణంలో పాత గోపాలకృష్ణ థియేటర్ వద్ద మృతి చెంది పడి ఉన్నట్టు కుటుంబసభ్యులకు సమాచారం అందింది. ఈమేరకు మృతుడి భార్య పార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో సచివాలయ సర్వేయర్‌కు గాయాలు


రోడ్డు ప్రమాదంలో గాయపడిన సర్వేయర్ దివ్య

మునగపాక : తోటాడ సచివాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న దివ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం ఉదయం విశాఖ నుంచి తన బైక్‌పై మునగపాక మండల రెవెన్యూ కార్యాలయానికి వెళ్తుండగా మునగపాక మండల సమీపంలో పూలతోటల జంక్షన్ వద్ద గోతులను తప్పించే క్రమంలో అదుపు తప్పి కింద పడ్డారు. దీంతో తీవ్రంగా గాయపడిన ఆమెను స్థానికులు ప్రైవేటు వాహనంలో అనకాపల్లి వందపడకల ఆస్పత్రికి తరలించారు. తోటాడ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు, సహచర ఉద్యోగులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దివ్యను పరామర్శించారు.

తండ్రీకొడుకులపై కర్రలు, కత్తులతో దాడి

- తండ్రి పరిస్థితి విషమం, కుమారుడికి గాయాలు
- నర్సీపట్నం ఆస్పత్రికి తరలింపు


రక్తపు మడుగులో పడి ఉన్న రాజబాబు, రోధిస్తున్న కుమారుడు రాజు

రావికమతం : టి.అర్జాపురం శివారు చిలకవానిపాలెం గ్రామంలో రహదారి విషయమై ఇరుకుటుంబాల మధ్య మంగళవారం ఉదయం జరిగిన ఘర్షణలో వియ్యపు రాజబాబు(62), అతని కుమారుడు రాజు(45)పై ముగ్గురు వ్యక్తులు కర్రలు, కత్తులతో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో వియ్యపు రాజబాబు(62)కు తీవ్రగాయాలయ్యాయి. అతని కుమారుడు రాజుకు స్వల్పగాయాలయ్యాయి. రక్తపు మడుగులో ఉన్న రాజబాబును కుమారుడు హుటాహుటిన నర్సీపట్నం ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నారు. ఈ విషయమై కొత్తకోట సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్‌ను సంప్రదించగా, ఘటనపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

10కిలోల గంజాయితో ఒకరి అరెస్ట్

మరొకరు పరార్


పట్టుబడిన గంజాయితో నిందితుడు

పాడేరు రూరల్ : ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తున్న ఒకరిని అరెస్ట్ చేశామని జి.మాడుగుల ఏఎస్‌ఐ డి.చిట్టిబాబు తెలిపారు. మత్స్యపురం జంక్షన్ వద్ద మంగళవారం ఉదయం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు ద్విచక్ర వాహనాల్లో ఇద్దరు వ్యక్తులు గంజాయి తరలిస్తున్నట్టు గుర్తించామని, వారిలో కరకపల్లి గ్రామానికి చెందిన మజ్జి ప్రసాద్ అనే వ్యక్తి పట్టుబడగా, మరో వ్యక్తి పరారయ్యాడని ఏఎస్‌ఐ తెలిపారు. పట్టుబడ్డ నిందితుడి వద్ద నుంచి 10 కిలోల గంజాయితో పాటు రూ.40 వేల నగదును స్వాధీనం చేసుకున్నామని, అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గోవులను తరలిస్తున్న లారీ పట్టివేత


పట్టుబడ్డ లారీ

నక్కపల్లి : అక్రమంగా గోవులను తరలిస్తున్న లారీని మంగళవారం నక్కపల్లి పోలీసులు పట్టుకున్నారు. 57 గోవులను కంటైనర్‌లో ఉంచి తరలిస్తున్నట్టు పోలీసులకు సమాచారం వచ్చింది. ఎస్‌ఐ శిరీష టోల్‌గేట్ వద్ద లారీని ఆపి తనిఖీ చేయగా లారీలో గోవులున్నాయి. వెంటనే లారీని నక్కపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గోవులను సింహాచలం గోశాలకు అప్పగించి కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

ఏడు తులాల బంగారం, వెండి చోరీ

అనకాపల్లిటౌన్ : మండలంలో చిన్నిబాబుకాలనీలో ఏడు తులాల బంగారం, వెండి చోరీకి గురైనట్టు పట్టణ ఎస్‌ఐ బి.వెంకన్న మంగళవారం చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. కాలనీకి చెందిన ఎ.వెంకట ప్రభాకరరావు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో అతని కుమారుడు శ్రీకాంత్ రెండురోజుల క్రితం అతనిని విశాఖ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నట్టు ఎస్‌ఐ చెప్పారు. ఈ నేపథ్యంలో శ్రీకాంత్ కుమారుడు ఆదిత్య సోమవారం రాత్రి ఇంటికి వచ్చి చూడగా ఇంటి వెనుక భాగంలో కిటికీ తలుపులు తెరిచి ఉండడంతో తన తండ్రి శ్రీకాంత్‌కు సమాచారం అందించాడు. ఇంట్లో చోరీ జరిగిందని శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ చెప్పారు.

గంజాయి, సారా కేసుల్లో ముగ్గురి అరెస్టు

మాకవరపాలెం: గంజాయి, నాటుసారా కేసుల్లో ముగ్గురిని అరెస్టు చేశామని ఎస్‌ఐ రామకృష్ణారావు తెలిపారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద గంజాయి తరలించేందుకు సిద్ధంగా ఉన్న కేరళకు చెందిన సహబాద్(24), మహమ్మద్ రాజా(21)లను మంగళవారం పట్టుకున్నామన్నారు. వీరి వద్ద ఉన్న కేజీన్నర గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే జంగాలపల్లికి చెందిన ఇళ్ల అచ్చియ్యమ్మ(52) నాటుసారా విక్రయిస్తుండగా పట్టుబడిందన్నారు. ఈమె వద్ద రెండు లీటర్ల సారా స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేసి కోర్టుకు అప్పగించామన్నారు.

ఏజెన్సీలో మరింత మెరుగైన వైద్య సేవలు

కలెక్టర్ సుమిత్‌కుమార్


పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

గంగవరం: గిరిజన ప్రాంత ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలోనే మెరుగైన వైద్యం అందించి, రిఫరల్ కేసుల శాతాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీమన్నారాయణ, ఎంపీడీవో శ్రీనివాసులు, వైద్యాధికారి సాయిరతన్, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పీహెచ్‌సీలో వైద్య సేవలు, మందుల స్టాకుపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ మాతా శిశు మరణాలు సంభవించకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించాలని సూచించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం సీహెచ్‌సీ, పీహెచ్‌సీలతో అన్ని రకాల మౌలిక సౌకరాయలు కల్పిస్తోందన్నారు. రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో త్వరలో 18 ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు, వైద్యుల నియామకం జరగనున్నట్టు తెలిపారు. 108, 104 అంబులెన్స్ నిర్వహణపై దృష్టి సారించినట్టు చెప్పారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. గంగవరంలో నిర్మాణంలో ఉన్న పీహెచ్‌సీ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం స్థానిక గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ప్రభుత్వ పథకాల అమలుతీరుపై ఆరా తీశారు.పాతగంగవరం శివారులో ఈ-పంట నమోదును పరిశీలించి, రైతులతో మాట్లాడారు. రైతు భరోసా, ధాన్యం కొనుగోలు అంశాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ శ్రీమన్నారాయణ, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏవో కె.విశ్వనాథ్, వైద్యాధికారి సాయి రతన్, వివిధ శాఖల అధికారులున్నారు.

రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ


భూ సర్వేను పరిశీలించి, రైతులతో మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

డుంబ్రిగుడ: ప్రభుత్వం చేపడుతున్న భూ రీ సర్వేతో భూములకు రక్షణ కలుగుతుందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. సొవ్వ పంచాయతీ కిరిడివలస, కొర్రా పంచాయతీల్లో జరుగుతున్న రీ సర్వేను ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గుణ మాట్లాడుతూ రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తోందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం రీసర్వే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేయిస్తున్నారన్నారు. తప్పుడు సమాచారంతో ఉన్న భూమి వివరాలను సరిచేసి నిజమైన రైతులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి రైతు దగ్గర ఉండి సర్వే చేయించుకోవాలని, సిబ్బంది, అధికారులకు సహకరించాలని కోరారు. రెవెన్యూ అధికారులు సర్వే వేగవంతం చేయాలన్నారు. ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు విజయ, సర్పంచ్ అర్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజారమేష్, డిప్యూటీ తహసీల్దార్ ముజీబ్, వీఆర్వోలు రవి, ఆర్‌ఐ హరి, నాయకులు కృష్ణారావు, చిరంజీవి, సింహాచలం, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఘాట్ రోడ్డులో లోయలోకి దూసుకెళ్లిన వ్యాన్


గాయపడిన వారిని 108లో రంపచోడవరం తరలిస్తున్న దృశ్యం


ఘాట్ రోడ్డులో లోయలోకి దూసుకెళ్లిన వ్యాన్

మారేడుమిల్లి : మారేడుమిల్లి–చింతూరు ఘాట్ రోడ్డులో ఓ వ్యాన్ అదుపు తప్పి లోయలోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో ఉన్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. చింతూరు మండలం మోతుగూడేనికి చెందిన బొలెరో మ్యాక్స్ పికప్ మినీ వ్యాన్ మోతుగూడెం నుంచి రాజమహేంద్రవరానికి వెళ్తుండగా మండలంలోని పాములేరు గ్రామం సమీపంలోని మలుపులో అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న లోయలోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో ఉన్న డ్రైవర్ పాలిశెట్టి దొరబాబు, సీతయ్య తీవ్రంగా గాయపడ్డారు. వారికి స్థానిక పీహెచ్‌సీలో చికిత్స అందించారు. అనంతరం మెరుగైన సేవల కోసం 108 అంబులెన్స్‌లో రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు..

పాఠశాలలో వివాదంపై ఎంఈవో విచారణ


పాఠశాలలో విచారణ చేస్తున్న ఎంఈవో బాలరాజు

ఎటపాక: మండలంలోని సీతాపురం మండల పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట కార్మికులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మధ్య నెలకొన్న వివాదంపై ఎంఈఓ నీలి బాలరాజు మంగళవారం విచారణ చేపట్టారు. ఇటీవల పాఠశాలకు వచ్చిన మహిళా చైర్మన్‌కు, వంట నిర్వాహకుల మధ్య జరిగిన గొడవలో ఒకరిపై మరొకరు దూషించుకున్నారు. ఈ మేరకు అందిన సమాచారం మేరకు ఇరు వర్గాలతో విచారణ చేపట్టారు. అయితే విచారణ సమయంలో కూడా వారు గొడవ పడ్డారు.దీంతో ఎంఈవో అసహనానికి లోనయ్యారు. విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగిస్తూ చిన్నారులను భయభ్రాంతులకు గురిచేయటం ఏమిటని ప్రశ్నించారు. ఇరువర్గాలతో మాట్లాడినప్పటికీ సఖ్యత లేకపోవడంతో త్వరలో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించి, ఓ నిర్ణయం తీసుకుంటామని ఎంఈవో బాలరాజు చెప్పారు.

బస్సు, వ్యాన్ ఢీ

పలువురికి గాయాలు


పోర్‌బై వద్ద ఢీకొన్న ఆర్టీసీ బస్సు, వ్యాన్

మోతుగూడెం : చింతూరు మండలం పోర్‌బై వద్ద మంగళవారం ఆర్టీసీ బస్సు, వ్యాన్ ఢీకొట్టుకున్నాయి. ఈ సంఘటనలో పలువురు గాయపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. సీలేరు నుంచి రాజమహేంద్రవరం వెళ్తున్న ఆర్టీసీ బస్సు, సీలేరు వైపు వెళ్తున్న వ్యాన్ పోర్‌బై వద్ద గుద్దుకున్నాయి. వ్యాన్‌కు బ్రేకులు ఫెయిల్ కావడంతో ఈ సంఘటన జరిగినట్టు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ స్వల్పంగా గాయపడగా, బస్సు ముందు భాగం పూర్తి దెబ్బతింది. ఈ సంఘటనలో గాయపడిన పలువురిని మోతుగూడెం ఏపీ జెన్‌కో ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ సత్తిబాబు తెలిపారు.

ముంచెత్తిన వాన

- మన్యాన్ని వీడని వర్షాలు
- స్తంభించిన జనజీవనం


కొయ్యూరులో భారీగా కురుస్తున్న వర్షం

సాక్షి, పాడేరు : పాడేరులో ఉదయం దట్టంగా మంచు తెరలు అలుముకోగా మధ్యాహ్నం నుంచి ఒక్కసారిగా వాతావరణం మారిపోయి భారీ వర్షం కురిసింది. చింతపల్లి, జీకే వీధి, జి. మాడుగుల, హుకుంపేట, పాడేరు మండలాల్లో రాత్రి వరకూ కురుస్తూనే ఉంది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. మిగిలిన ప్రాంతాల్లో జల్లులతో పాటు ఓ మోస్తరు వర్షం కురిసింది.

92.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

జిల్లా వ్యాప్తంగా 92.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జీకే వీధిలో 32, అడ్డతీగలలో 2.4, కూనవరంలో 16.8, మారెడుమిల్లిలో 8.4, చింతపల్లిలో 5.2, హుకుంపేటలో 4, పాడేరులో 3, వై. రామవరంలో 2.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ప్రధాన వాగులు, గెడ్డల్లో వరద ప్రవాహం అధికంగానే ఉంది.

కొయ్యూరులో గంటపాటు భారీ వర్షం

కొయ్యూరు: మండల కేంద్రంలో మంగళవారం ఉరుములు, పిడుగులతో కూడి భారీ వర్షం కురిసింది. కాలువలు ఉధృతంగా ప్రవహించాయి. రోడ్లు జలమయం అయ్యాయి. అధిక వర్షాల కారణంగా పంటలకు తెగుళ్లు సోకుతున్నాయని గిరి రైతులు వాపోతున్నారు.

చింతపల్లి రూరల్: మండల కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షానికి రోడ్లపైకి నీరు వచ్చేసింది. జనజీవనం స్తంభించింది.

పలుచోట్ల చెట్ల కొమ్మలు విద్యుత్ లైన్లపై పడటంతో సరఫరా నిలిచిపోయింది. పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- పాడేరు, అరకు, రంపచోడవరం గ్రామాల్లో 'గడప గడపకు'
- ఎమ్మెల్యేలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, చెట్టి పాల్గుణ, నాగులపల్లి ధనలక్ష్మిలకు ఘన స్వాగతం


మూలపేటలో సంక్షేమ పథకాల బ్రోచర్‌ను గ్రామస్తులు అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్ల భాగ్యలక్ష్మి


సిర్లమామిడివలసలో గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ


గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

కొయ్యూరు: గిరిజన సంక్షేమం, అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని మూలపేట పంచాయతీ బొంకులపాలెం, మర్రిపాలెం, మూలపేటలో గ్రామాల్లో మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 250 గడపలను ఎమ్మెల్యే సందర్శించారు. సంక్షేమ పథకాల అమలు తీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ఏజెన్సీ అభివృద్ధికి పెద్దపీట: పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ఏజెన్సీ అభివృద్ధి జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనుల అభ్యున్నతి కోసం విశేష కృషి చేస్తున్నారన్నారు. గిరిజన రైతులకు అటవీ హక్కు పట్టాలు కలిపించడం చరిత్రాత్మకమన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఎవరికైనా పథకాలు రాకుంటే పూర్తిగా వివరాలు తెలుసుకొని పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు సక్రమంగా, సకాలంలో అందుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు నూకరాజు, వైస్ ఎంపీపీ వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు, సర్పంచ్‌లు వెంకటలక్ష్మి, భవానీ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ముసిలినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు బాబులు, ఉప సర్పంచ్ కొండలరావు, ఎంపీడీవో మేరీరోజ్, నాయకులు సత్యనారాయణ, రాజులమ్మ, నూకాలమ్మ, సుధాకర్, సూరిబాబు, పోతురాజు, శేఖర్, చిన్నబాయి, సురేష్ పట్నాయక్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ రూరల్: అర్హులందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని పద్మాపురం పంచాయతీలో భీముడువలస, సిర్లమామిడివలస, రణజిల్లేడ గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 227 గడపలను సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లోని రహదారులు, డ్రైనేజీ తదితర సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యేకు విన్నవించారు.
దీనిపై ఎమ్మెల్యే పాల్గుణ స్పందించి ఆయా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీపీ ఉషారాణి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి అస్తినకుమార్,(శ్రీను), వైస్ ఎంపీపీ రామన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజారమేష్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్, సర్పంచ్‌లు సుస్మిత, రాధిక, ఎంపీటీసీ సభ్యురాలు కుమారి, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో వెంకటేష్‌నాయకులు అరుణకుమారి, సుమిత్ర, రఘునాథ్, అప్పాలు, రంజిత్, యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

రాజవొమ్మంగి: మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రభుత్వం అందిస్తోందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని దూసరపాము సచివాలయ పరిధిలోని ఎర్రంపాడు, సుబ్బంపాడు గ్రామాల్లో మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఆయా గ్రామాల్లో 136 గడపలను సందర్శించారు. గ్రామస్తులకు ఆమెకు తిలకందిద్ది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలుచేస్తున్న గ్రామ సచివాలయం, వలంటీర్ల వ్యవస్థతో ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. గడప గడపకు కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా తమకు భూమి లేకపోయినా పది ఎకరాలు ఉన్నట్టు రికార్డుల్లో చూపించడంతో పలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నామని పలువురు ఎమ్మెల్యేకు సమస్యను విన్నవించారు. పూర్వీకుల నుంచి భూముల పంపకంతో పరిమితికి మించి భూకమతాలు ఉన్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ధనలక్ష్మి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణకు ఆదేశించారు. జాతీయరహదారి నుంచి ఎర్రంపాడు వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మించాలని, మార్గ మధ్యలో వట్టిగెడ్డ వాగుపై వంతెన నిర్మించాలని పలువురు ఎమ్మెల్యే కోరారు. త్వరలో సమస్య పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, మండల పార్టీ కన్వీనర్ రామకృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు జ్యోతి, సర్పంచ్ శివ, వైస్ ఎంపీపీ చంద్రరాణి, రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు గంగదుర్గ, సర్పంచ్‌లు శుభలక్ష్మి, చంద్రుడు, శుభలక్ష్మి, నిర్మలాదేవి, పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటేష్‌రాజు, నాయకులు సత్యనారాయణ, రాజుబాబు, ముసలయ్య, వెంకటరమణ, తాతారావు, ఎస్ఐ గోపీ నరేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వంతెన కోసం వినతి


ఎంపీ మాధవికి వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్ సుబ్బారావు

డుంబ్రిగుడ: కించుమండ సమీపంలోని సంపంగి గెడ్డపై వంతెన (బ్రిడ్జి) నిర్మించాలని కోరుతూ అరకు ఎంపీ గొడ్డేటి మాధవిని సర్పంచ్ తదితరులు వినతిపత్రం అందజేశారు. విశాఖపట్నంలోని క్యాంపు కార్యాలయంలో ఎంపీ మాధవిని వారు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంపంగి గెడ్డపై వంతెన గురించి వివరించారు. 2014లోని హుద్‌హుద్ తుపానులో వంతెన కొట్టుకుపోయిందని, ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మించలేదని, దీంతో చాలా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వినతిలో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఎంపీ మాధవి వంతెన నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు ఆయన చెప్పారు.

ఎమ్మెల్యే గణేష్‌కు పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పరామర్శ


ఎమ్మెల్యే గణేష్‌ను పరామర్శిస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్ల భాగ్యలక్ష్మి, నేతలు

సాక్షి, పాడేరు: కాలికి గాయంతో వైద్యసేవలు పొంది కోలుకుంటున్న నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌ను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పరామర్శించారు. నర్సీపట్నంలోని బొడ్డుపల్లి గ్రామంలోని అతని నివాస గృహానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మంగళవారం వెళ్లారు. మూడు రాజధానులకు మద్దతుగా ఇటీవల గొలుగొండలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే గణేష్ గాయపడ్డారు. ఆయనను పాడేరు ఎమ్మెల్యే పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు బాబులు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమణి తదితరులున్నారు.

జీసీసీ జూనియర్ అసిస్టెంట్ మృతికి సంతాపం


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జీసీసీ మేనేజర్ వెంకటేశ్వర్లు

డుంబ్రిగుడ: గిరిజన సహకార సంస్థ జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బి.శ్రీనివాసరావు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జీసీసీ బ్రాంచ్ మేనేజర్ బుక్క వెంకటేశ్వర్లు, సిబ్బంది మృతుడి కుటుంబానికి కలిసి పరామర్శించారు. మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీసీసీ తరపున రూ.25వేలను మృతుడు శ్రీనివాసరావు కుటుంబానికి ఆర్థికసాయమందించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలు అందేలా చర్యలు తీసుకుంటామని మేనేజర్ మృతుడి కుటుంబానికి భరోసా ఇచ్చారు. జీసీసీ సూపరింటెండెంట్ దామోదర్, సిబ్బంది ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


ర్యాలీలో పాల్గొన్న సీఐ దేముడుబాబు

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ఆవరణలో ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అరకులోయ సీఐ జి.దేముడుబాబు మంగళవారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి సహకరించాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా × మీ కోసం మీ పోలీసు ˆ కార్యక్రమంలో భాగంగా గంజాయి, సారా అనర్థాలపై అవగాహన కల్పించారు. భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పర్యాటకులతో స్నేహపూర్వకంగా మెలగాలని, ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో వెంకటేష్, పోలీస్, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు తప్పనిసరి


వరిపై తెగుళ్లను పరిశీలిస్తున్న ఏఓ రమేష్‌నాయుడు

రాజవొమ్మంగి: వరిపై చిరుపొట్టదశలో పొడచూపుతున్న తెగుళ్ల నివారణకు రైతులు చర్యలు చేపట్టాలని రాజవొమ్మంగి వ్యవసాయాధికారి రమేష్ నాయుడు సూచించారు. ఆయన మంగళవారం మండలంలోని పలు పంటలను పరిశీలించారు. వరిపై ప్రస్తుతం అగ్గితెగులు, పొట్టకుళ్లు అధికంగా కనుపిస్తున్నాయన్నారు. మరో వారం, పదిరోజుల్లో వెన్నులు బయటకు వచ్చే సమయం కావడంతో పంటకు తగిన గాలి, వెలుతురు తగిలే చూడాలన్నారు. నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. నిత్యం వర్షాలు కురుస్తుండడం, ఆకాశం మేఘావృతమై ఉండడంతో వరిపై తెగుళ్ల ఆశిస్తాయన్నారు. అగ్గితెగులు నివారణకు ట్రై సైక్లోజోల్ (భీమ్) 0.6 గ్రాములు లీటరు నీటికి లేదా ఐసోప్రొథాయేన్ 1.5 మిల్లీలీటర్లు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. పొట్టకుళ్లు తెగులు అదుపునకు కాసుగామైసిన్ 2 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు తమను గాని లేక ఆర్‌బీకేలో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి సలహాలు, సూచనలు తీసకోవచ్చన్నారు.

నేడు డౌనూరులో 'గడప గడపకు '

కొయ్యూరు: మండలంలోని డౌనూరు పంచాయతీలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హాజరవుతారని, పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు.

నాడు-నేడు పనులు వేగవంతం

- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ


కళాశాలలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

డుంబ్రిగుడ: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు-నేడు ద్వారా మంజూరైన రూ.83లక్షల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు పెద్దపీట వేశారని, ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కలిపించేందుకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్‌కు దీటుగా రూపురేఖలు మారుతున్నాయన్నారు. నాడు-నేడు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు గీతా, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజారమేష్, నాయకులు కృష్ణారావు, సింహాచలం, శ్రీరాములు, మల్లేష్, ప్రిన్సిపాల్ పార్వతి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగుతో భూసంరక్షణ

రంపచోడవరం: ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు పాటించడం ద్వారా భూమిని సంరక్షించుకోవచ్చని లయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, సహజ వనరుల యాజమాన్య విభాగం మేనేజర్ కోటేశ్వరరావు అన్నారు. పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం డివిజన్‌లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లుకు వాతావరణ అనుకూల వ్యవసాయం- అందుబాటులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అంశంపై ఒకరోజు వర్క్‌షాపు జరిగింది. ఆయన మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం, భూతాపం అంశాలపై వివరించారు. వాతావరణ ఉద్గారాలు తగ్గించే వ్యవసాయం చేస్తే బాగుటుందన్నారు. సంప్రదాయ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు పాటించాలని తీర్మానించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి వివరించారు. చిన్న తరహా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సాగునీరు, తాగునీటి కోసం సౌరశక్తిని ఉపయోగించుకోవడంతో వాతావరణంలో ఉద్గారాలను తగ్గించుకోవచ్చన్నారు. పర్యావరణ మార్పులు, ఆహారం గురించి ఆకుల పద్మావతి వివరించారు.

బోధన సామర్థ్యాలు పెంచుకోవాలి


మాట్లాడుతున్న ఎంఈవో తాతబ్బాయి

మారేడుమిల్లి: ఉపాధ్యాయులు తమ బోధన సామర్థ్యాలను పెంపొందించుకోవాలని ఎంఈవో కె.తాతబ్బాయి దొర అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యా శాఖ, సమగ్ర శిక్షా అభియాన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న నాలుగు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఎంఈవో తాతబ్బాయి దొర మాట్లాడుతూ మొదటి విడతలో మండలంలోని 49 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తామని, రెండవ విడతతో మిగిలిన వారికి శిక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుని విద్యార్థుల అభ్యసనా స్థాయిని పెంపొందించాలని సూచించారు. రీసోర్స్ పర్సన్లుగా వెంకటేశ్వర్లు, కమలాకర్ బాబు, దేవిరెడ్డి, జగజీవన్ వ్యవహరిస్తున్నట్టు చెప్పారు.

మెటల్ క్వారీ అనుమతికి తీర్మానం


జడ్డంగి సచివాలయంలో నిర్వహిస్తున్న గ్రామసభ

రాజవొమ్మంగి: జడ్డంగి వద్ద సర్వే నంబర్ 188లో, 2.1 హెక్టార్ల విస్తీర్ణం గల ఓ కొండను మెటల్‌క్వారీ కోసం ఉపయోగించుకోవచ్చని మంగళవారం గ్రామసభ తీర్మానించింది. 516ఈ జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా అవసరమైన మెటీరియల్ కోసం అనంతపురానికి చెందిన ఓ వ్యక్తి దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై రెవెన్యూ, అటవీశాఖ అధికారులు, గ్రామ పంచాయతీ పాలకవర్గంతో జరిగిన పీసా గ్రామసభలో ఈ మేరకు అనుమతి ఇస్తు తీర్మానించారు. పంచాయతీ కార్యదర్శి పావని, సర్పంచ్ మురళీకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు, వార్డుమెంబర్లు, నాయకులు, వీఆర్వో సీతారపు నానాజీ, పోలీసు అధికారులు, పరిసర ప్రాంత రైతులు పాల్గొన్నారు.

వీవోఏల నిరసన

ముంచంగిపుట్టు: సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక వెలుగు కార్యాలయం ఎదుట వీవోఏలు బైఠాయించి మంగళవారం నిరసన చేపట్టారు. ఉద్యోగ భద్రత, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజారావు, జ్యోతి, భీమరాజు తదితరలు పాల్గొన్నారు.
గూడెంకొత్తవీధి: ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మండలానికి చెందిన వీవోఏలు వెలుగు కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన చేశారు. ఏపీఎంకు వినతిపత్రం అందజేశారు. చంటమ్మ, బాలరాజు, శోభన్ పాల్గొన్నారు

స్వచ్ఛందంగా గోతుల పూడ్చివేత


రహదారిపై గుంతలు పూడుస్తున్న దృశ్యం

ఎటపాక: మండల కేంద్రం ఎటపాకలో ప్రధాన రహదారిపై ఉన్న గోతులను సర్వేయర్ దీపిక ఆధ్వర్యంలో మంగళవారం పూడ్చివేశారు. భద్రాచలం నుంచి చర్ల వెళ్లే రహదారిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గోతులు పడ్డాయి. ఈ ప్రాంతంలో తరచు వాహనాలు ప్రమాదాలకు గురికావడంతో సర్వేయర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గోతులను సిమెంట్, కంకరతో పూడ్చివేశారు. ఈమెకు సహకారంగా సీఐ గజేంద్రకుమార్, ఎస్ఐ పార్థసారది, వివిధ పార్టీల నాయకులు నర్సింహరావు, సతీష్, ఉమాశంకర్‌నాయుడు తదితరులు వచ్చారు.సర్వేయర్ సేవా భావాన్ని పలువురు అభినందించారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి


కంఠభంసుగుడ పాఠశాలను సందర్శించిన యూటీఎఫ్ నాయకులు

అరకులోయ రూరల్: మండల కేంద్రంలో మంగళవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో జీపుజాత నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మహేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈనెల 30న పాడేరులో చేపట్టనున్న యూటీఎఫ్ రాష్ట్ర స్థాయి సదస్సు విజయవంతం చేయాలని కోరారు. బృందం సభ్యులు పర్యటించి గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రఘునాథ్ శెట్టి, రాంబాబు, బాబూరావు, దేముడు తదితరులు పాల్గొన్నారు.
అడ్డతీగల: మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన జీపుజాతలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు చెప్పారు. పాఠశాలల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

రంపచోడవరం: రంపచోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కెవీవీ సత్యనారాయణ అధ్యక్షతన జాతీయ సేవా సంస్థ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 125 జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. విద్యార్థులకు దేశభక్తి గీతాలు, పరుగు పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుతులు అందజేశారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం


రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో ఉమామహేష్

గూడెంకొత్తవీధి: వంచెల గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో ఉమామహేష్ మంగళవారం సందర్శించారు. సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కార్డులను అర్హులందరికీ అందజేయాలని ఆదేశించారు. సిబ్బంది రోజూ హాజరు విధిగా వేయాలని, గైర్హాజరైతే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని నిర్మాణంలో చెత్త సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు.

సమస్యలతో సతమతం


చిత్తడిగా మారిన కామయ్యపేట రోడ్డు



రాయపల్లిలో నిరుపయోగంగా చెత్త సంపద తయారీ కేంద్రం

హుకుంపేట: తుపాను కారణంగా వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు ప్రాంతాల ప్రధాన రహదారులు దెబ్బతిన్నాయి. మండలంలోని ఎగమాలపాడు, కిన్నెర్లోవా, దుగ్గం రోడ్లతో పాటు ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతానికి వెళ్లే ప్రధాన రహదారి కామయ్యపేట రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయని, రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హుకుంపేట-కామయ్యపేట రోడ్డు పీఆర్ నిధులతో సుమారు 2.40 కోట్లతో రోడ్డు మంజూరైనప్పటికీ పనులు ఇంకా ప్రారంభం కాలేదంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

నిరుపయోగంగా చెత్త సంపద తయారీ కేంద్రం

అడ్డతీగల: అడ్డతీగల మండలం రాయపల్లిలో రెండున్నరేళ్ల క్రితం రూ.6 లక్షలు వ్యయం చేసి చెత్త నుంచి సంపద కేంద్రం నిర్మించారు. నెలరోజులైనా గడవక ముందే సంపద కేంద్రం నిరుపయోగంగా మారింది. ఇనుప రేకులు, పైపులు పాడైపోయాయి. సంపద కేంద్రం పరిస్థితిని స్థానిక పంచాయతీ అధికారులు మండల స్థాయిలోని ఎంపీడీఓ, ఉపాధి హామీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఉన్నతాధికారులకు వివరించిన ఉపాధి హామీ అధికారులు మరమ్మతుల కోసం నిధులు సరిపడకపోవడంతో పనులు నిలిచిపోయాయి. రెండేళ్లుగా పనులు జరగకపోవడంతో చెత్త సంపద కేంద్రం అలంకారప్రాయంగా దర్శనమిస్తోందని,శిథిల దశకు చేరుకుంటుందని స్థానికులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీఓ రత్నరాజు మాట్లాడుతూ ఈవోపిఆర్డీ, ఉపాధి హామీ అధికారులతో చర్చించి సంపద కేంద్రం వినియోగంలోనికి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ మృతికి సంతాపం


మృతుడు వర్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు

వై.రామవరం: రంగంపేట మండలం జి.దొంతమూరు గ్రామ సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఇ.సుభాష్‌చంద్రవర్మ మృతిపట్ల స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం సంతాప సభ నిర్వహించారు. ఎంపీపీ కడబాల ఆనందరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు భారతిబాబు, బాబీ తదితరులు పాల్గొన్నారు. వర్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. బార్గవచరన్, లోవకుమారి, దీప, భవాణి, తదితరులు పాల్గొన్నారు.

మిడ్డేమీల్స్ జిల్లా కమిటీ నూతన కార్యవర్గం

చింతపల్లి రూరల్: అల్లూరి సీతారామరాజు జిల్లా మధ్యాహ్న భోజన పథకం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా లక్ష్మీ, సాముదేవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షుడు చిన్నయ్య పడాల్ తెలిపారు. చింతపల్లిలో సోమవారం జరిగిన జిల్లా మహ సభలో ఆయా మండలాల నుంచి వచ్చిన కార్మికుల సమక్షంలో 15 మంది సభ్యులతో కూడిన కమిటీ నియామకమైనట్టు తెలిపారు.

రైతులకు అండగా ప్రభుత్వం

కూనవరం: ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రెండవ విడత రైతు భరోసా, పీఎం కిసాన్ సొమ్మును జమ చేసిందని, సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు విజయ మంగళవారం చెప్పారు. వారు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, అనేక సంక్షమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒకవేళ రైతుల ఖాతాల్లో సొమ్ము జమకాకపోతే రైతు భరోసా కేంద్రంలోని వ్యవసాయ సిబ్బంది, ఏవో దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశాల మేరకు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.